**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.డి.వి.ఎస్. సోమయాజులు**

**ఎ.ఎస్.నెం.24/2018**

**తీర్పు:**

తేది.16-09-2017 నాటి ఒ.ఎస్.నెం. 24/2017/ఎఫ్.2లో ప్రభుత్వ ఏ జెంటు- జిల్లా కలెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు వద్ద, జారీ చేయబడిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలు చేయబడినది.

ప్రారంభంలో, మధ్యంతర దరఖాస్తులు విచారణ కొరకు తీసుకొనబడినవి మరియు మధ్యంతర ఉత్తర్వు మంజూరైనది.తరువాత,లేవనెత్తబడిన వాదాంశముల దృష్ట్యా, సంబంధిత ప్రభుత్వమునకు, ఏజెంటు నుండి మొత్తము రికార్డు తెప్పించుటకు రిజిస్ట్రారు కార్యాలయము ఆదేశించబడినది.రికార్డు అందినది,ఇరు గౌరవనీయ న్యాయవాదుల అంగీకారముతో,తేది. 11-09-2018నాడు విచారణ కొరకు స్వీకరించబడినది, మరియు పూర్తిగా వినినాను.

అప్పీలుదారులు/ప్రతివాదులు 5 మరియు 6 ల యొక్క న్యాయవాది శ్రీ పి.వి. కృష్ణమూర్తి మరియు ప్రతివాదులు/ వాదులు 1 నుండి 3ల యొక్క గౌరవ న్యాయవాది శ్రీ పి.వి.రమణల వాదనలను కోర్టు వినినది.

మొత్తము విచారణ త్వరితగతిన పూర్తి చేయబడినదని మరియు ఆస్తులలోని ముఖ్యమైన హక్కులు కల్గియున్న వ్యాజ్యము అతి శ్రీఘ్ర గతిని పరిష్కరించ బడినదనియు,

తన అతి ముఖ్యమైన వాదాంశముగా, అప్పీలుదారులు/ప్రతివాదుల 5 &6 గౌరవ న్యాయవాది అర్థించెను.నోటీసు అందచేయబడలేదనియు, సాక్ష్య పత్రములు కక్షిదారునికి తెలియకుండా స్వీకరించబడినవనియు,ఆలకించు అవకాశము ఇవ్వకుండానే, విశిష్టతలపై నిర్ణయము ప్రకటించబడినదనియు ఆయన యొక్క ప్రతివాదన.

అప్పీలులోని ముఖ్య ఆధారములలో ఆధారము నెం.2,3,5,6,9 మరియు 10లను, అప్పీలుదారు గౌరవ న్యాయవాది ముఖ్యమైనవిగా గుర్తింపబడినవి.దీనికి అదనముగా, ఏ జిల్లా కలెక్టర్ వివాదమును పరిష్కరించుచున్నారో, ఆయనే వివాదములో కక్షిదారునిగా పేర్కొనబడినదనియు, గౌరవ న్యాయవాది సమర్పించెను. అందువలన, ఆయన తన కేసులోనే తాను కక్షిదారునిగా ఉండి వివాదమును పరిష్కరించ జాలరని ఆయన యొక్క ప్రతివాదన., ఈ పేరాలో వివరణగా పేర్కొనబడిన ఆధారములు, అప్పీలు దారుని గౌరవ న్యాయవాదిచే కొనసాగించబడిన వాదనలు యొక్క మొత్తము సారాంశములో భాగముగా ఉన్నవి.

దీనికి సమాధానముగా, ప్రభుత్వము యొక్క ఏ జెంటుచే పట్టిన ప్రక్రియ, సరియైనదేనని, మరియు అది ఏజన్సీ చట్టములతో ఏకీకృతముగా ఉన్నదనియు, ప్రతివాదులు/ వాదుల యొక్క గౌరవ న్యాయవాది పేర్కొనెను. ధీర్ఘకాలిక, సివిల్ విచారణ మొత్తము ప్రక్రియగా ఉద్దేశించబడలేదనియు మరియు ప్రభుత్వ ఏజంటు సవాలు చేయబడిన

ఉత్తర్వును జారీ చేయుటలో ఎటువంటి తప్పును చేయలేదనియు, ఆయన ప్రతివాదన. న్యాయవాది ప్రకారము నోటీసులు అందచేయబడినవని, మరియు ప్రస్తుత అప్పీలు దారులను విచారణ గురించి తెలియునని మరియు ఐనప్పటికీ వారు దావా విచారణలో పాల్గొనలేదు.

ఈ వ్యాజ్యములోను మరియు ఇటువంటివేయైన ఇతర వ్యాజ్యములలోను, ఇదే పద్ధతిలో ఉత్తర్వులు ఇవ్వబడిన వాస్తవము దృష్ట్యా, విచారణ కొరకుప్రధాన అప్పీలునే విచారణ కొరకు తీసుకొనబడినది. ఇందు ఇమిడియున్న వ్యాజ్యాంసముల దృష్ట్యా, ఈ వ్యాజ్యమును శీఘ్రముగా వినవల్సిన అవసరము పై, అప్పీలుదారుల గౌరవ న్యాయవాది ఒత్తిడి చేసెను. ప్రాధమిక న్యాయ సూత్రములను మరియు న్యాయ విజ్ఞాన శాస్త్రమునకు ఇవ్వవల్సిన గౌరవము ఇవ్వకుండా, కక్షిదారులు, ప్రత్యేకంగా గిరిజనలు/ ఏజన్సీ ప్రాంతమునకు చెందిన వారి విలువైన ఆస్తి హక్కులను శీఘ్రగతిన పరిష్కరించబడినవని, ఆయన పేర్కొనెను.ఈ కేసు తొందరపాటుతో న్యాయం యొక్క క్లాసిక్ కేసు అని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభముగా, నోటీసుల జారీ సంబంధించి, ప్రభుత్వ ఏజంటు నుండి ప్రవేశపెట్టబడిన,సాక్ష్యపత్రము యొక్క ఫోటో స్టాట్ ప్రతి, పుట-29, తేది. 16-09-2019ను విచారణ తేదిగా నిర్ణయించబడియున్న నోటీసును తన తరపున మరియు శ్రీ

తాండ్ర దిలీప్ కుమార్ తరపున ప్రభుత్వ ఏజంటు యొక్క న్యాయ ప్రక్రియలో, రెండవ అప్పీలుదారుడు మరియు6వ ప్రతివాదిగా ఉన్న, నోటీసు ప్రతిని శ్రీ తాండ్ర కొండలరావు తీసుకున్నట్లు ఈ న్యాయస్థానము గమనించినది.అందువలన, నోటీసు అందజేయబడలేదనుటను మరియు ఫలితముగా అన్యాయము, గురించి మనవి చేయుట నిజానికి సాక్ష్యాధారముల నుండి పుట్టినది కాదు.

ఈ వ్యాజ్యములో దాఖలు చేయబడిన వాద పత్రము ఈ క్రింది ముఖ్యమైన ఉపశమనముల కొరకు:

ఎ) వాద పత్రములోని షెడ్యూల్ – ఆస్తికి వాదులు సంపూర్ణ హక్కుదారులుగా ప్రకటించుట.

బి) వాదులకు, దావా షెడ్యూల్ ఆస్తిని స్వాధీనము చేయవలెనని, ప్రతివాదులు 5 మరియు 6లను ఆదేశించవలెనని.

సి) ప్రతివాదులు 5 మరియు 6ల యొక్క రికార్డులో మార్పులు మరియు పట్టాదారు పాస్ పుస్తకములు, హక్కు మూల ప్రత్రములును రద్దు చేయవలెనని ప్రతివాది–3ను ఆదేశించవలెనని.

డి) వాదులకు భూసేకరణ నష్టపరిహారమును జారీ చేయుటకు ప్రతివాది 4ను ఆదేశించవలెనని.

ఇ) దావా ఖర్చుల ప్రధానము.

ఎఫ్)    వ్యాజ్యములోని పరిస్థితులలో,అర్హమైనవి మరియు సరియైనవని, గౌరవ న్యాయస్థానము భావించు ఇతరు ఉపశమనములు.

ప్రభుత్వ ఏజంటు – జిల్లా కలెక్టర్ సమక్షములో ఉన్న కక్షిదారులు, ఈ క్రింది విధముగా :

I. <u>I. వాదులు</u>
   1. 1. జలగం సూర్య రావు
   2. 2. జలగం రవి కుమార్
   3. 3. జలగం జయకుమార్

II. <u>II ప్రతివాదులు</u>
   1. 1. జిల్లా కలెక్టర్, పశ్చిమ గోదావరి, ఏలూరు, వద్ద
   2. 2. రెవెన్యూ డివిజనల్ అధికారి,కుకునూరు, పశ్చిమ గోదావరి, జిల్లా
   3. 3. తహశీల్దార్, కుకునూరు మండలం
   4. 4. భూసేకరణాధికారి– ప్రత్యేక కలెక్టర్ పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టు పశ్చిమ గోదావరి జిల్లా
   5. 5. తాండ్ర కొండల రావు
   6. 6. తాండ్ర దిలీప్ కుమార్

దావా- షెడ్యూల్ ఆస్తికి, తాము సంపూర్ణ హక్కుదారులమను ప్రకటనను వాదులు కోరుతున్నట్లు ఈ న్యాయస్థానము గమనించినది.ఇక్కడ వాదులుగా ఉన్న ప్రతివాదులు 5 మరియు 6లను, ఆస్తి స్వాధీనము తిరిగి అందచేయుటకు ఆదేశమును కూడా వారు కోరుతున్నారు.అప్పీలుదారుల పేరు మీదున్న హక్కుమూల పత్రములను, పట్టాదారు పాస్ పుస్తకములను రద్దు చేయుటకు ఇతరయైన ఆదేశములను మరియు వాదులను భూసేకరణ నష్టపరిహారము చెల్లింపుకు ఆదేశములను కోరినారు.

అందువలన, దావాలో ప్రతివాదులైన అప్పీలుదారులు ఆస్తి యొక్క వాస్తవ భౌతిక స్వాధీనము కల్గియున్నారనియు, మరియు ఆస్తిమూల హక్కుపై ఒక వివాదమున్నదని, కోరబడిన ఉపశమనములు చాలా స్పష్టముగా చేయుచున్నవి. ప్రతివాదులు 5 మరియు 6 (ప్రస్తుత అప్పీలు దారులు) ఎందువలన మరియు ఏ పరిస్థితులలో ఆస్తి స్వాధీనము పొందియున్నారో కనుగొనుటకు, ఒకసారి ఈ అంశములు లేవనెత్తబడినప్పుడు, మరియు ప్రతివాదులు/ ప్రతివాదులు ఆస్తి స్వాధీనము తిరిగి అందచేయబడుటకు ప్రార్థించబడినప్పుడు, ప్రభుత్వ ఏజెంటు/జిల్లా కలెక్టర్ తగిన జాగ్రత్త తీసుకొనవల్సినది. దురదృష్టవశాత్తు, ఇది చేయబడలేదు.

వాద పత్రములోని పేరా -5ను చదువుట వలన, ప్రతివాదులైన 5 మరియు 6లు ఎవరైతే అప్పీలుదారులను పట్టా పాసు పుస్తకములు మరియు ఆర్& ఆర్ ( హక్కుల రికార్డు)

పుస్తకములు జారీ చేయబడినవి.కల్పితమైన మరియు తప్పుడు సాక్ష్య పత్రములను ప్రస్తుత అప్పీలు దారుడు ఆర్& ఆర్ మొదలగునవి పొందుటకు ఉపయోగించిరని, ఆరోపణలున్నవి. అటువంటి గంభీరమైన ఆరోపణలున్నప్పుడు, దానిపై సమగ్రమైన దర్యాప్తు చేయవల్సి ఉన్నది.

దురదృష్టశాత్తు, అది చేయబడలేదు.

ఇంతేకాకుండా, ప్రశ్నలో ఉన్న అసలు భూమి యొక్క యజమాని, మొదటి వాది యొక్క తండ్రి జలగం, నారాయణ రావు అని, సవాలు చేయబడిన ఉత్తర్వు చదువుట తెలియచేయును.ప్రభుత్వ ఏజంటు రిజిస్ట్రరు చేయబడిన పత్రము నెం. 289/1977ను పరిశీలించి, అది 1977లో అమలు పర్చబడుట వలన, అది చెల్లదగిన పత్రము కాదని నిర్ణయించెను.జలగం సూర్య రావు, జలగం రవికుమార్ మరియు జలగం జయకుమార్ అను పేర్లు గల వాదులు, జలగం నారాయణ రావు యొక్క కుమారుడు, మరియు మనవడు అనునది గుర్తించుటలో ప్రభుత్వ ఏజంటు విఫలుడైనాడు. ప్రభుత్వ ఏజంటు పరిగణించిన క్రయ దస్తావేజును వ్రాయించి ఇచ్చినది జలగం రవికుమార్. ఆయన, ప్రస్తుత అప్పీలుదారుల పక్షమున తేది.01-08-1977లో ఆస్తిని బదిలీ చేసెను. ఈ అంశమును ప్రభుత్వ ఏజంటుఅసలు పరిగణించనే లేదు.

సవాలు చేయబడిన ఉత్తర్వులో పరిగణించబడిన దాఖలు చేయబడిన వాద పత్రము

జత చేసిన సాక్ష్య పత్రము, సాక్ష్య పత్రమే కాదని, ఈ న్యాయస్థానము కూడా గుర్తించినది.ప్రభుత్వ ఏజంటు సమక్షమున, వాదులు దాఖలు చేసినవి ఐదు సాక్ష్య పత్రములు మాత్రమే ఉన్నవి.1977 సాక్ష్య పత్రము దాఖలు చేయబడినప్పుడు, ఎవరు దాఖలు చేసినది పేర్కొనబడలేదు.ఈ సాక్ష్య పత్రము వాదుల నుండి స్వీకరించబడినదా లేక ఏ ఇతర కక్షిదారుడా లేక ఎవరి నుండి అనునది కూడా స్పష్టముగా లేదు.

రబడిన మిగిలిన సహాయములను అనుమతించకుండా, పట్టాదారు పాసు పుస్తకములను మరియు హక్కుమూల పత్రములను రద్దు చేయమని, కుకునూర్ సబ్-కలెక్టరును ఆదేశించుచూ తేది. 16-09-2007లో తుది ఉత్తర్వులు జారీ చేయబడినవి.అనుమతులు లేక తిరస్కరించుటలను విడిచి పెట్టి, సహాయములు/ప్రార్ధనలను ఉత్తర్వులలో చర్చించుట కూడా జరుగలేదు.

తన ముందుకు వచ్చిన వ్యాజ్యములో, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరుకు చెందిన జిల్లా కలెక్టర్, మొదటి వాది యనునది కూడా, ప్రభుత్వ ఏజంటు గుర్తించలేదు. దావాలో జిల్లా కలెక్టర్ కక్షిదారుడుగా చేర్చబడియుండగా, ఆయనను కక్షిదారునిగా తీసివేయుట గాని, మరియు/ లేక సరియైన కక్షిదారునిచేర్చుట గానీ,చేయు సరియగు చర్యలు తీసుకొనకుండా, ఆయన వివాదమును పరిష్కరించకుండా ఉండవల్సినది.అంటువంటి వ్యాజ్యములలో, సి.పి.సి., ఆర్డర్ 1 రూల్ 10(2) మార్గదర్శకమైన విషయముగా ఉండవలెను.

వివాదములోని ఒక కక్షిదారుడు, ఆయన వ్యాజ్యములో ఆయనే

న్యాయనిర్ణేతకాజాలరు.ఇది మన న్యాయశాస్త్ర వ్యవస్థ యొక్క ప్రాధమిక సూత్రము.

నిబంధనలకు వ్యతిరేకమైనదను ఆధారము మీద, 1977 క్రయ దస్తావేజు రద్దు చేయబడినదను వాస్తవము దృష్ట్యా, ప్రారంభములోనే ఈ విషయములను ప్రముఖముగా పేర్కొనబడినవి.

జారీ చేయబడిన సవాలు చేయబడిన ఉత్తర్వు ను  చదువుట ద్వారా, లెవనెత్తబడిన ముఖ్య వాదాంశములు పరిష్కరించబడనే లేదు.

ఈ కేసులో స్వీకరణకు వచ్చు ప్రశ్నలు:

ఎ)మొదటి వాది యొక్క తండ్రిచే అమలు పర్చబడిన క్రయదస్తావేజు చెల్లదగిన సాక్ష్య పత్రమా లేక కాదా ?

బి)  కోరిన విధముగా ప్రకటనకు వాదులు అర్హులై ఉన్నారా? సి) ప్రతివాదులైన 5 మరియు 6లు గా ఏ అప్పీలుదారులు ఉన్నారో, వారు చట్టప్రకార స్వాధీనతలో ఉన్నట్లయితే, స్వాధీనం తిరిగి అందచేతను కోరుటకు అర్హులై ఉన్నారా?

డి) చివరకు మరియు పట్టాదారు పాసు పుస్తకములు మరియు మూల హక్కు పత్రములను రద్దు చేయవాల్సియుండునా?

ఇ) ఇవ్వబడిన భూసేకరణ పరిహారమునకు ఎవరు అర్హులై ఉన్నారు ?

ఈ న్యాయస్థాన సమక్షమునకు ఇటువంటి ఉత్తర్వులు క్రమంగా వచ్చుచున్నవని పేర్కొనుటకు ఈ న్యాయస్థానము బాధపడుచున్నది.అడవి ప్రాంతములలో నివశించు మరియు చాలా కాలముగా, సమాజములో పెద మరియు అణగద్రొక్కబడిన వర్గమునకు చెందిన వారి అతి వాస్తవమైన హక్కులు ఇటువంటి సంక్షిప్త ధోరణిలో పరిష్కరించబడినవి.చట్టము అనుమతించిన న్యాయ సదృశ అధికారములను, ప్రభుత్వ ఏజంటు–కమ్–జిల్లా కలెక్టర్, సమయం మించకుండా ఇప్పటికైనా వినియోగించవల్సియున్నది.వారు ఇతర పరిపాలన భాధ్యతలపై బడిన భారముతో ఉన్నారు అనునది వాస్తవమే అయినప్పటికీ, షెడ్యూల్ ప్రాంతములకు చెందు వివాదములు పరిష్కరించుటకు వారు ప్రత్యేక అధికారములు పొంది ఉన్నారని, మరియు కొన్ని ప్రాంతములలో సివిల్ మరియు నేర న్యాయసంబంధిత భాధ్యతలు నిర్వహించుచున్నారని వారు మరిచిపోవు చున్నారు.దర్యాప్తు ఏ ప్రకారము నిర్వహించవల్సియుండునో, దానిని ఎ.పి. ఏజన్సీ నిబంధనలు, 1924 స్పష్టముగా వ్యవహరించుచున్నది.

పశ్చిమ గోదావరి,తూర్పు గోదావరి, విశాఖపట్నం,శ్రీ కాకుళం,ఆదిలాబాద్,వరంగల్, ఖమ్మం, మరియు మహబూబ్ నగర్ జిల్లాల, కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్లు, ఈ తరహా వివాద పరిష్కారమునకు అధికారాలను ఇవ్వబడినారు.ఏజిన్సీ నిబంధనలలోని, నిబంధన

1 ప్రకారము, ఏజన్సీ ప్రాంతము లోపల, వారు జిల్లా న్యాయమూర్తులు, మరియు మేజిస్ట్రేటులుగా ఉందురు.

అటువంటి వివాదముల న్యాయ నిర్ణయ ప్రక్రియకు మరియు పరిష్కారము కొరకు ఎ.పి. ఏజన్సీ నిబంధనలు, 1924,లో రూపొందించబడినవి. ఎప్పుడైనా అనుసరించవల్సి యున్నట్లయితే, అవి అతి స్వల్పము. నిబంధనలు 14 నుండి 20లు, దావా దాఖలు, విచారణ మరియు న్యాయ నిర్ణయములతో వ్యవహరించును.నిబంధన 21, అధీకృత ఏజంట్లు/ న్యాయవాదుల హాజరీ గురించి, వ్యవహరిస్తుంది. నిబంధనలు 22 నుండి 24లు, ప్రొసెస్/ నోటీసులు అందచేయుట మొదలగు వాటి గురించి, నిబంధనలు 26 నుండి 28లు కక్షిదారుల హాజరీ గురించి మరియు వారి గైర్హాజరీ గురించి వ్యవహరించును.నిబంధన 29 ఆ తదుపరివి, డిక్రీలు మరియు ఉత్తర్వుల అమలుతో వ్యవహరించును.పైన పేర్కొన్న అన్నింటికి అదనముగా, నిబంధనలు 42 మరియు 43లులో తాత్కాలిక ఇంజక్షన్, రిసీవర్ నియామకము వంటి మధ్యంతర ఉపశములు అనుమతించు అధికారములు కూడా, స్పష్టముగా చెప్పబడినవి.ఈ స్వభావము గల వ్యాజ్యములలో, తీర్పులుతీవ్ర నిర్లక్ష్యధోరణిలో చెప్పబడు చుండుట వలన ఇటువంటి మొత్తము నిబంధనలకు అత్యంత ప్రాధాన్యము ఇవ్వబడినవి.అధికారము ఇవ్వబడినప్పటికీ న్యాయము చేయుటలో వాటిని అరుదుగా ఉపయోగించుచున్నారు.అటువంటి వ్యాజ్యములలో ఇమిడి యున్న అంశములను

పరిశీలించక పోవుట మరియు శీఘ్రు తిరస్కరణ  జఠిల సమస్యలకు దారి తీయును, అవి కొన్ని వ్యాజ్యముల విషయములో కొన్ని తరాల వరకు కొనసాగును.

ప్రస్తుత వ్యాజ్యములో, సవాలు చేయబడిన ఉత్తర్వులో ఒక క్రయ దస్తావేజు ఆధారముగా తీసుకొనబడినది.ఈ దస్తావేజు ఎవరు మరియు ఎప్పుడు దాఖలు చేసినది స్పష్టముగా లేదు. సాక్ష్యముల పరీక్షించుటకు రూల్ 16 వ్యవహరించును. సాక్ష్యము/వాదనలు స్వీకరించుటను, రూల్ 15(జి) ఏర్పాటు చేయును.వాస్తవమునకు, ప్రదర్శిత సాక్ష్య పత్రముగా గుర్తించునపుడు, అటువంటి పత్రముపై సమ్మతి లేఖనము చేయవలెనని, సి.పి.సి. రూల్ 4 ఆర్డర్ 13 ఆదేశించుచున్నది. దానిపైన్యాయమూర్తి యొక్క చేవ్రాలు లేక ఇనీషియల్ కల్గియుండవలెను. దానినే, రికార్డుతోపాటు పంపినట్లయితే, సాక్ష్య పత్రములోని అంశములను పరిశీలించుటకు ఉన్నత న్యాయస్థానమునకు వీలుకల్పించును. ప్రస్తుత కేసులో, క్రింది కోర్టు రికార్డు పిలువబడినప్పటికీ, క్రయ దస్తావేజును వాదులచే దాఖలు చేయబడినదా లేక వేరెవరైనా అనునది, ఈ న్యాయస్థానము నిర్ణయించ లేకపోయినది.దీనికి అదనంగా, జలగం నారాయణరావు అమలు పర్చిన పత్రము నెం.265/1959 అను వేరొక పత్రము,  ఏదైతే  ఉన్నదో, దాని ద్వారా, ఎకరాలు 3.10 కుంటల విస్తీర్ణము గల, కొండపల్లి గ్రామంలో భూమిని తాండ్ర ధర్మారావు పక్షములో బదిలీ చేసినట్లు, ఆయన పేర్కొనెను.ప్రభుత్వ ఏజంటు ఈ సాక్ష్య పత్రమును కూడా  విచారణలోనికి

తీసుకొనలేదు.

ఏలూరు, ప్రభుత్వ ఏజంటు-కమ్- జిల్లా కలెక్టర్ చే, తీర్పుపై సంతకము చేయబడలేదని కూడా ఈ న్యాయస్థానము గమనించినది.న్యాయస్థాన ఉత్తర్వులు, ప్రత్యేకముగా తీర్పులు మరియు డిక్రీలపై, ఏ అధికారి అట్టివి ప్రకటించునోవారు తప్పనిసరిగా సంతకము చేయవలెను అని గుర్తించుట ముఖ్యము.

తీర్పు/ ఉత్తర్వు కొన్ని కక్షిదారుల హక్కులు మరియు భాద్యతలను నిర్ణయించును మరియు వాటి వలన తీవ్ర పరిణామము లుండును.తప్పనిసరిగా, తీర్పు అనునది, స్టాంపు, సీలు మరియు, దానిని ప్రకటించిన అధికారి యొక్క సంతకము కల్గియుండవలెను.ఎవరైతే తీర్పు వెలువరించినారో, వారు దానిపై సంతకము చేయవల్సి యుండునని, సివిల్ ప్రోసిజరు కోడ్ మరియు క్రిమినల్ పోసిజరు కోడ్ ఆదేశించుచున్నవి.అటువంటి ఏజంటు సమక్షములోని కేసులలో కూడా ఇటువంటి పద్ధతినే అనుసరించవలెను. ప్రస్తుత కేసులో, సాక్ష్య పత్రము, అనుకున్నట్లుగానే ఎలక్ట్రానిక్ సంతకము కల్గియున్నది.కక్షిదారుల హక్కులను పరిష్కరించు తీర్పు మీద ప్రకటించు అధికారిచే ఎల్లప్పుడు సంతకము చేయబడి ఉండవలెను.

ఎ.పి. భూమి మరియు పట్టాదారు పాసు పుస్తకములు, హక్కుల చట్టము, 1971లోని నిబంధనలను, ప్రభుత్వ ఏజంటు కూడా పట్టించుకోలేదు..నమోదైన వాటి యొక్క సవరణ/దిద్దుబాటులకు పద్ధతి క్రమమునకు పేర్కొనబడిన చట్టము కూడా నిబంధన

చేసినది.

అందువలన, మొత్తము అంశమును పునర్విచారణ తదుపరి, ఈ క్రింది ఆదేశములతో, ఈ కేసులోను మరియు ఇటువంటి అన్ని ఇతర కేసులతో పాటుగా, ఈ అప్పీలును అనుకూలముగా తీర్మానించవల్సినదని, ఈ న్యాయస్థానము యొక్క అభిప్రాయము :–

ఎ) ఆయన న్యాయ నిర్ణాయక అధికారి కనుక, వ్యాజ్యములో కక్షిదారునిగా జిల్లా కలెక్టరును కొనసాగించాలా అనునది పరిష్కరించవలెను.

వ్యాజ్యము నిర్ణయించుటలో, కక్షిదారునిగా ఆయన హాజరీ అవసరమా కాదా అని ఏజంటు కూడా నిర్ణయించగలరు.తనను కక్షిదారునిగా చూపించ బడినట్లయితే, తన స్థానములో ఒక సముచితమైన కక్షిదారుని చేర్చుకొన వచ్చును.

బి) విస్తృత విచారణ క్రమమును ఎల్లప్పుడూ అనుసరించవల్సిన అవసరము, లేదనునది వాస్తవమైన ఉండగా, ఏమైనప్పటికి ఏజన్సీ నిబంధనలను ఖచ్చితముగా అనుసరించి తీరవలెను.సహజ న్యాయ సూత్రములు సంక్రమింప చేయు వాదనలు విను అవకాశమును, అతిగా సంక్షిప్తముగా చేయరాదు లేక పక్కకు తోసిపుచ్చరాదు.

సి) నిబంధనల షరతుల ప్రకారముగా నోటీసు ఉత్తర్వు ఇవ్వవలెను, మరియు ఇరు కక్షిదారులను అవకాశము ఇవ్వవలెను.

డి) సాక్ష్య పత్రములను తీసుకొనవలెను, గుర్తించవలెను మరియు సూచికలో చేర్చవలెను. మౌఖిక సాక్ష్యము ఇవ్వబడినచో, బహిరంగ న్యాయస్థానములో దానిని రికార్డు చేయవలెను మరియు దానిపై సాక్షి మరియు అధ్యక్ష్యత వహించుచున్న అధికారి సంతకము చేయవలెను.

ఇ) తీర్పులు వ్రాయు సందర్భములోను మరియు వాటిని ప్రకటించునపుడు, స్వీకరించబడిన మరియు పరిగణించబడిన సాక్ష్య పత్రములపై వ్యాఖ్యానము క్రమమైనదేనా, కాదా అనునది నిర్ణయించుటలో, ఉన్నత న్యాయస్థానములు వీలు కల్పిస్థాయి. సాక్ష్యముల అనుబంధమును కూడా తయారు చేయవలెను మరియు తీర్పునకు జతచేయవలెను.

ఎఫ్) ఉత్తర్వులను ప్రకటించు అధికారిచే తీర్పులు మరియు డిక్రీలు సంతకము చేయబడి ఉండవలెను.సంబంధిత విభాగము ధృవీకరించబడిన ఉత్తర్వు ప్రతులను జారీ చేయవచ్చును, కానీ తీర్పులపై సంతకము చేయు అవసరము మరియు ఆవశ్యకతలను అతిగా నొక్కి చెప్పరాదు.

జి) హక్కుల ప్రకటన కల్గియుండు వ్యాజ్యములు శీఘ్ర గతిగా గాని శ్రద్ధ లేనట్లుగా

గాని వ్యవహరించరాదు.ప్రతికేసులోను అతి విస్తారమైన, కారణములతో కూడిన తీర్పు ఎల్లప్పుడూ అధికార మివ్వబడనప్పటికీ, ప్రతి కేసులోని తుది ఉత్తర్వు లేక తీర్పు, చాలినన్ని కారణములు కల్గి ఉండవలెను మరియు లేవనెత్తబడిన అన్ని కీలక అంశములను వ్యవహరించవలెను.వ్యాజ్యములోని వాదాంశములు మరియు ప్రతి విషయమును చర్చించవలెను మరియు సమాధానమివ్వవలెను. ఏ ప్రార్ధన/విషయము అనుమతించబడినది మరియు ఏది తిరస్కరించబడినదో , తుది ఉత్తర్వులో స్పష్టముగా తెలియ చేయవలెను.

హెచ్) ప్రభుత్వ ఏజంటు-కమ్-జిల్లా కలెక్టర్లువారి స్వంత నియమిత కార్యకాలపములో అధిక భారము వారిపై ఉన్నదనునది వాస్తవమే అయి ఉండగా, న్యాయము చేయుట మాత్రమేకాకుండా, జరిగినట్లుగా కనిపించవలెను అను వాస్తవము పై దృష్టి కోల్పోరాదు.విలువైన హక్కులుతో కూడియున్న, ఇటువంటి స్వభావము కల ఉత్తర్వులు జారీ చేయుటకు ముందు తగిన జాగ్రత్తలు తప్పక తీసుకొనవలెను.గిరిజన ప్రాంతాలు/షెడ్యూల్ చేసిన ప్రాంతాల్లోని వారిలో ఎక్కువ మంది పేదలు.

అందువల్ల, వారి కేసులను నిర్ణయించడంలో ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలి.

ఈ పరిశీలనలు మరియు ఆదేశములలో ఈ అప్పీలు అనుకూలముగా

అనుమతించబడినది.ఏలూరు వద్ద గల, పశ్చిమగోదావరి జిల్లా ప్రభుత్వ ఏజంటు-కమ్-జిల్లా కలెక్టరు, తేది.16-09-2017న ఓ.ఎస్.నెం.24/2017/ ఎఫ్-2లో జారీ చేయబడిన సవాలు చేయబడిన ఉత్తర్వు రద్దు చేయబడినది. ప్రభుత్వ ఏజంటు సమక్షములోని ప్రతివాదులు మరియు వాదులుగా ఉన్న, ప్రస్తుత అప్పీలుదారులు మరియు ప్రతివాదులను ఇద్దరికి అవకాశము, ఇచ్చిన తదుపరి, అతి ఖఠినమైన కాల పరిమితిలో, పున:దర్యాప్తు నిర్వహించుటకు, *ప్రభుత్వ ఏజంటు*కు ఈ వ్యాజ్యము వెనుకకు త్రిప్పి పంపబడినది.

ఉదాహరణ పూర్వకమైనవే గాని మరియు సమగ్రమైనవికాని ఈ మార్గదర్శకములతో పాటుగా, 1924, ఏజన్సీ నిబంధనలను ముద్రణ ఉన్నట్లు గాను, మరియు అందలి స్ఫూర్తి ని అనుసరించవలెనని చెప్పనవసరము లేదు.

కేసులోని పరిస్థితులలో, ఖర్చుల గురించి ఎట్టి ఉత్తర్వు లేదు. ఈ కేసులలోని ఇతర దరఖాస్తులు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడతాయి.

**డి. వి. ఎస్. సోమయాజులు, న్యాయమూర్తి**

తేదీ: 14.12.2018